# 3 వ్యవసాయ ఆర్డినెన్సులు - మరి రైతులుఎక్కడ?

విస్సా కిరణ్ కుమార్

**September 11, 2020**

**ఆహారం, వ్యవసాయం, రైతులు - AHSA వెబినార్**

**Alliance for Sustainable and Holistic Agriculture (ASHA)**

# ఆర్డినెన్స్‌ల పేరులోనే వాటి అర్థం తెలుస్తున్నది

1.రైతు ఉత్పత్తుల వ్యాపార వాణిజ్య (ప్రోత్సాహక, సులభతర) ఆర్డినెన్స్20

2.రైతుల(సాధికారత, రక్షణ) ధర హామీ, సేవల ఒప్పుఒప్పుఒప్పంద ఆర్డినెన్స్2020

3.అత్యవసర సరుకుల (సవరణ) ఆర్డినెన్స్ 2020

# ఈ ఆర్డినెన్సుల నిజమైన పేర్లను చూద్దాం

1) ఏపిఎంసి లను పక్కకు తోసివేసే ఆర్డినెన్సు

2) కాంట్రాక్ట్ వ్యవసాయం ఆర్డినెన్సు

3) వ్యవసాయ వ్యాపార  కంపెనీలకు (ఆహార నిల్వలు చేసే స్వేచ్ఛను) ఇచ్చే ఆర్డినెను

- ఈ ఆర్డినెన్సులు నిజంగా ఎవరికి ప్రయోజనం చేకూరుస్తాయి?
- ప్రభుత్వం ఈ ఆర్డినెన్సులను ఇంత హడావిడిగా ఎందుకు తెచ్చింది?
- ఈ మూడు ఆర్డినెన్సులను కలిపి చూడాల్సిన స్థూల పరిస్థితి ఏమిటి?

# ఎవరికీ లాభం? ఎవరికీ నష్టం?

రైతులు

X

కంపెనీలు

వ్యవసాయ రంగం

వినియోగదారులు (పరిశ్రమలతో సహా)

# ఎవరికి లాభం? ఎవరికి నష్టం?

- వీటిని మనం  కేవలం రైతులు వినియోగదారులు మధ్య వైరుధ్యం లేదా వ్యవసాయ రంగం ఇతర  రంగాలకు మధ్య వైరుధ్యం గా మాత్రమే చూడకూడదు
- రైతులకు కంపెనీలకు మధ్య చాలా పెద్ద అసమతౌల్యత వుంది
- వ్యవసాయ రంగానికి  సహాయపడుతుంది అని చెప్పి ముందుకు తెస్తున్నవి రైతులను పణంగా పెట్టి  కంపెనీలకు  లాభం చేకూర్చవచ్చు
- ఇవి కొత్తవేమీ  కాదు *( అమెరికా వ్యవసాయ రంగంలో వున్న వే!)*
- గమనిక:  రైతులు, వినియోగదారులు ఇద్దరు పౌరులే . వ్యవసాయ రంగంలో  వున్న కార్పొరేషన్లు పౌరులు కాదు.

# అత్యవసర సరుకుల చట్టం సవరణ

- ఇంతకు ముందున్న చట్టంలో రైతులు, రైతు ఉత్పత్తిదారు సంఘాలు ఉత్పత్తులను నిల్వ చేయటంపై ఆంక్షలు లేవు.
- గతంలో కంపెనీలపై ఆంక్షలు ఉండేవి - అంటే ఇది కంపెనీలు (ఆహారాన్ని నిల్వ చేసుకునే స్వేచ్ఛను కల్పించే ) సవరణ
- గత చట్టం ప్రకారం ప్రభుత్వం అప్పటికే ఆహార పదార్థాలను చాలావరకు అత్యవసర సరుకుల చట్టం నుండి మినహాయించింది.
- *" ప్రత్యేక ఆహార పదార్థాల (లైసెన్సింగ్ అవసరాలు, నిల్వల పరిమితి, రవాణా ఆంక్షల) తొలగింపు ఆదేశం, 2016"* గోధుమ గోధుమ ఉత్పత్తులు, వడ్లు, బియ్యం, ముతక ధాన్యం, చక్కెర, బెల్లం, వంట నూనె గింజలు, వంట నూనెలు, పప్పుధాన్యాలు, వనస్పతి, ఉల్లిపాయలు, ఆలుగడ్డలు మొదలైనవాటి పై ఆంక్షలు తొలగించింది.

# అత్యవసర సరుకుల చట్టం సవరణ ఏమిటి?

- ఆహార పదార్థాల సరఫరాను - యుద్ధం, కరువు, ప్రకృతి వైపరీత్యాలు, అసాధారణ ధరల పెరుగుదల వంటి అసాధారణ పరిస్థితులలో మాత్రమే నియంత్రించవచ్చు,
- గత సంవత్సరంతో పోల్చినప్పుడు లేదా గత 5 సంవత్సరాల సగటు ధర కంటే రిటైల్, ఉద్యాన ఉత్పత్తుల ధరలలో 100%, పాడైపోయే ఆహార పదార్థాల రిటైల్ ధర 50% పెరుగుదల వున్నప్పుడు మాత్రమే ఆహార నిల్వలను నియంత్రించే ఆదేశాలు ఇవ్వవచ్చు.
- అటువంటి ఆదేశం ఆహారనిల్వ శుద్ధి సామర్థ్యానికి మించి లేనప్పుడు లేక ఎగుమతి డిమాండ్ ను మించనప్పుడు వర్తించదు

*ఉదాహరణకు అదానీ కంపెనీకి ఎప్పుడు నిల్వ వుండే అవకాశం లేదు*

**ఈ సవరణ ప్రభుత్వంఆహార నిల్వలను నియంత్రించే హక్కును పూర్తిగా తొలగిస్తుంది**

# అత్యవసర సరుకుల చట్టం సవరణ పర్యవసానాలు

**కంపెనీలకు**

- నిల్వల పరిమితి, ఆంక్షలు వుండవు
- మరింత పెద్దఎత్తున నిల్వ చేసుకునే వీలు, సరఫరా, మార్కెట్ల పై మరింత అదుపు
- దిగుమతిదారులకు, కంపెనీలు పెద్ద విస్తీర్ణంలో భూములు లీజుకు తీసుకోవటానికి తలుపు బార్లా తెరవటం (ఆఫ్రికాలో అదానీ కంపెనీ చేసినట్లు)

**రైతులకు**

- వారి నిల్వ సామర్థ్యంలో, ద్రవ్య స్థితిలో మార్పు లేదు
- కంపెనీలతో బేరమాడే సామర్థ్యం తగ్గుతుంది
- **కంపెనీలు మార్కెట్ పై ఆధిపత్యం వహించటంతో ధరలు తగ్గవచ్చు**
- **రైతులు నిల్వల సామర్థ్యాన్ని మెరుగుపరచడం విషయంలో ప్రభుత్వం చేతులు ఎత్తేసింది.**

# ఏపి ఎం సిలను పక్కకు నెట్టివేసి ఆర్డినెన్సు

- ఏపిఎంసి ల లో సమస్యలున్నాయి, కానీ అవి సమిష్టి బేరమాడే శక్తిని  ఇస్తాయి. స్థానిక పరిపాలక సంస్థలు పర్యవేక్షించడం అనేది కీలక పాత్ర వహిస్తుంది.
  ఉదా. కర్నూల్ లో ఉల్లి ధరలు, ఆదిలాబాద్ లో ప్రతిలో
  పత్తి లో తేమ  కొలత

- "  నియంత్రణ లేని"  కొత్త విధానం పెద్ద సమస్య అవుతుంది.
  మారుమూల గ్రామాల లోని రైతుల అనుభవాలు, మార్కెట్ యార్డులకు దగ్గరలో వుండే రైతుల అనుభవాలలో ధరలు, తేమ కొలతలు, తూకం తదితర అంశాల విషయాలలో చాలా తేడా వుంది.
- కొత్త ఆర్డినెన్సులో  కేవలం ధర నియంత్రణ పైన మాత్రమే అతి తక్కువ నియంత్రణ వుంది -  మిగిలిన విషయాలమీద ఎటువంటి నియంత్రణ లేదు.
- అమ్మకాలు చాలా చోట్ల విస్తరిస్తాయి కాబట్టి స్థానిక  స్థాయిలలో గుత్తాధిపత్యం ఏర్పడుతుంది.

# ఏపి ఎం సిలను పక్కకు సెట్టివేసి ఆర్డినెన్స్ (contd)

- రాష్ట్రాల పాత్రను కేంద్ర ప్రభుత్వం కబళించటం అంగీకారం కాదు. స్థానిక నియంత్రణ, పర్యవేక్షణ అవసరం. స్థానిక ప్రభుత్వం ఎక్కువ అందుబాటులో ఉంటుంది, రైతులకు రాజకీయంగా ఎక్కువ జవాబుదారీగా ఉంటుంది. మునుపటి ఏపిఎంసి నమూనాను అత్యధిక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి.
- ఏపిఎంసి మార్కెట్లను తొలగించిన తర్వాత బీహార్ అనుభవం: నియంత్రణ తొలగించిన తర్వాత రైతులను "సంకెళ్లనుండి విముక్తిచేసి" రైతులకు మెరుగైన ధర లభించిందా? వరి, మొక్కజొన్న వంటి ప్రధాన పంటలలో బీహార్ లో రైతులకు ఇతరరాష్ట్రాలతో పోల్చినప్పుడు 25% తక్కువ ధర లభించింది.
- ఏపిఎంసి మార్కెట్లను బలహీనపరచటం వల్ల ప్రభుత్వం మార్కెట్ జోక్యం ద్వారా రైతులకు కనీస మద్దతు ధర అందించే సామర్థ్యం తగ్గుతుంది. Whither PM-AASHA?

# కాంట్రాక్ట్ వ్యవసాయం ఆర్డినెన్సు

- ప్రస్తుతమున్న కాంట్రాక్ట్ వ్యవసాయం  అసలు రిజిస్టర్ కాకుండా నియంత్రణ లేకుండా వున్నదని  తెలంగాణ,  ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో హైబ్రిడ్ విత్తనాలను సాగు చేసే రైతుల అనుభవాలు తెలియజేస్తున్నాయి.  కంపెనీలు బయటికి కనిపించకుండా మధ్యవర్తులపై ఆధారపడుతున్నాయి. వాటికి ఎటువంటి జవాబుదారీ తనం లేదు, రైతులను ధరలు, విత్తనాల నాణ్యత విషయాలలో దోపిడీ చేస్తున్నాయి.
- ఒక వైపు చిన్న సన్నకారు రైతులు మరొక వైపు  పెప్సికో లేదా నూజివీడు కంపెనీల మధ్య పెద్ద ఎత్తున అసమానతలు
- “ రైతుల(సాధికారత, రక్షణ) ధర హామీ, సేవల ఒప్పంద ఆర్డినెన్సు2020”  రైతులకు ఎటువంటి రక్షణ కల్పించదు, మంచిధరలకు హామీ ఇవ్వదు.
- “ రైతు సేవా”  కాంట్రాక్టులు  కంపెనీలు పెద్ద విస్తీర్ణంలో భూములను హస్తగతం చేసుకోవటానికి ఉపయోగించుకునే అవకాశం వుంది.

# మూడు ఆర్డినెన్సుల స్థూల చిత్ర పటం

- 
- ప్రభుత్వం రైతులకు మెరుగైన ధర, మార్కెట్లకు హామీ కల్పించే జోక్యం మద్దతు నుండి ఉపసంహరించుకుంటున్నది
- వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయటానికంటూ కంపెనీలకు పెట్టుబడులను పెంచటమనేది చోదక శక్తిగా కనిపిస్తున్నది
- ఇదంతా రైతులకు సహకారం అందిస్తుంది అని ప్రభుత్వం చెబుతున్నది – కానీ అది దానిని  నిజంగా నమ్ముతున్నదా అనేది స్పష్టంగా లేదు. లాక్ డౌన్ కాలంలో ఈ ఆర్డినెన్సులను తెచ్చిన పద్దతి సాధారణ సమయంలో  రైతుల నుండి వ్యతిరేకత వస్తుందని ప్రభుత్వం  భయపడింది అని సూచిస్తుంది.

# బిజెపి /ఎన్ డిఏల విధానపరమైన పిల్లిగంతులు

- **2014 మార్చ్/ మే:** రైతులకు C2+50% ఇస్తామని కనీస మద్దతు ధరపై పెద్ద వాగ్దానం
- **జూన్ 2014- డిసెంబర్ 2017:** కనీస మద్దతు ధరవిషయంలో పెంచినది చాలా తక్కువ. రాష్ట్ర ప్రభుత్వాలు బోనస్ ధర ఇవ్వకుండా నివారణ. శాంతకుమార్ కమిటీ నివేదిక ఎఫ్ సి ఐ, ఎంఎస్ పి, సేకరణలు పక్కన పడేయటం. సుప్రీం కోర్టు లో వేసిన అఫిడవిట్ లో ఎంఎస్ పి పెంచటం సాధ్యం కాదు అని చెప్పటం. రైతులను ఆదాయాలను రెట్టింపు చేస్తామనే కొత్త వాగ్దానం లో ఎం ఎస్ పి ప్రస్తావనే లేదు.
- **2018 జనవరి నుండి:** కొత్త ఎం ఎస్ పి వాగ్దానం(A2+FL +50%), ఎం ఎస్ పి పెంపుదల, ధరల లోటు చెల్లింపు పథకం, PM-AASHA పథకం, 22,000 గ్రామీణ మార్కెట్ల స్థాయిని పెంచటానికి GRAM పథకం …
- **2020 జూన్ నుండి:** 3 వ్యవసాయ ఆర్డినెన్సులు, కంపెనీలు రైతులకు మంచి ధర ఇస్తామని హామీ ఇవ్వటం!

# రైతులకు కావలసింది ఏమిటి?

- వ్యవసాయానికి ప్రభుత్వ మద్దతు తప్పనిసరి. “ రైతులకు ప్రయోజనం చేకూర్చటానికి ప్రభుత్వం ఉపసంహరించుకోవటం” ఒక ఎండమావి – అది కంపెనీలు బలపడటానికే సహాయపడుతుం.
- 3 వ్యవసాయ ఆర్డినెన్సులు రైతుల ప్రయోజనాలకు హానికరమైనవి, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలి!
- రైతులు, ఎఫ్ పిఓ లు మార్కెట్లతో లావాదేవీలు జరిపే సామర్ధ్యాన్ని బలోపేతం చేసి వాల్యూ గొలుసు నుండి అధికంగా లాభపడేటట్లు వారి సామర్ధ్యాలు పెంచాలి – ప్రత్యేకించి నిల్వ, శుద్ధి సామర్ధ్యాలు, ఆర్ధిక సహాయం.
- ఎక్కువ రకాల పంటలకు ఎం ఎస్ పి ని అమలు చేయాలి: రాగి, జొన్న పంటల విషయంలో కర్ణాటక, చిరుధాన్యాల విషయంలో ఒడిశా అనుభవాలు ప్రభుత్వ జోక్యం వల్ల పంటల వైవిధ్యం పెరగటానికి కూడాతోడ్పడుతుంది అని తెలియజేస్తున్నాయి.

# రైతులకు కావలిసింది..

- AIKSCC రూపొందించిన రైతులకు గిట్టుబాటు ధరలకు హామీ కల్పించే బిల్లు ఈ కిందఇచ్చిన అనేక చర్యల ద్వారా రైతులకు మద్దతు ధర అందేటట్లు చేయమని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తుంది:
  - ధర ఎం ఎస్ పి కంటే తక్కువగా వున్నప్పుడు మార్కెట్ జోక్యం
  - రేషన్ దుకాణాలు, అంగన్ వాడీ కేంద్రాల ద్వారా వైవిధ్యం గల ఆహారాన్ని అందించటం తో జోడించి సేకరణను విస్తరించటం
  - ధరల నష్టపరిహారం, ప్రయివేటు వ్యాపారులకు ప్రోత్సాహకాలు
  - మార్కెట్లలో వేలంపాటకు ఎం ఎస్ పి ని కనీస ధరగా తీసుకోవటం
  - అన్ని కాంట్రాక్టులకు ఎం ఎస్ పి ని కనీస ధరగా తీసుకోవటం
- ధరలు, మార్కెట్ మద్దతుకు అదనంగా అనేక సమర్ధవంతమైన చర్యలు, ప్రత్యేకించి వ్యవస్థాగత రుణాలు, వాస్తవసాగుదారులను గుర్తించటం, వైపరీత్యాలు బీమా ఉపశమనం, ఆదాయ మద్దతు